మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణం రాణి మల్లమ్మ దేవి చెరువు సంరక్షణ కోరుతూ అభిమాని ఫౌండేషన్, స్పార్క్ సొసైటీ ఆధ్వర్యంలో చెరువు చుట్టూ ఉన్న తారకరామ కాలనీ, సాయినగర్, స్వామి వారి వీధి, రాతి పని వీధి, కోరాడ వీదిలలో నివాసస్తులకు 2 వేల మట్టి గణపతి విగ్రహాలను ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్. కే.కే.రంగారావు(బేబీ నాయన) పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక ప్రతిమలను వాడి కాలుష్య నివారణకు సహకరించాలని ఎమ్మెల్యే బేబీ నాయన కోరారు. కార్యక్రమంలో అభిమాని సంస్థ అధ్యక్షులు రెడ్డి రాజగోపాల నాయుడు, స్పార్క్ సొసైటీ సంస్థ అధ్యక్షులు శ్రీ పద్మనాభం , సుంకరి సాయిరమేష్ , పెద్దింటి మనోజ్, చెలికాని కేశవ తదితరులు పాల్గొన్నారు.

ఒకరోజు ముందే ఎన్టీఆర్ భరోసా...

ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి కొండపల్లి

గ్రామస్తులతో మమేకమై సమస్యలపై ఆరా

విశాలాంధ్ర-బొండపల్లి: పేదలకు ఇబ్బంది కలగకూడదన్న ఉద్దేశంతో ఒక రోజు ముందే పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. సెప్టెంబరు 1వ తేదీ ఆదివారం కావడంతో, ముందురోజే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని వెళ్లడించారు. బొండపల్లి మండలం జియ్యన్నవలస గ్రామంలో శనివారం ఉదయం మంత్రి శ్రీనివాస్ పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికీ వెళ్లి లబ్దిదారులకు పింఛన్లు అందజేశారు. కిడ్నీ వ్యాధిగ్రస్తుడు చుక్క అప్పారావు పూరి పాకలోనికి వెళ్లి మరీ పింఛన్ అందించారు. ఇటీవలే ప్రమాదానికి గురై కాలు పోగొట్టుకున్న ఎర్ర శ్రీను కదలలేని పరిస్థితిలో ఉంటే అతని పూరి గుడిసిలోకి వెళ్లి మరీ మొర విన్నారు. అతనికి ప్రభుత్వం నుంచి సహాకారాన్ని అందిస్తామని, పింఛన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. శిథిలావస్థకు చేరిన అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. దాని స్థానంలో కొత్త భవనాన్ని నిర్మిస్తామని, అంతవరకు ప్రత్యామ్నాయ భవనంలో కేంద్రాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్థులతో మమేకమై, వారి సమస్యలను తెలుసుకున్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద కాలువలను నిర్వహించాలని ఆదేశించారు. త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని, పూర్తిస్థాయిలో త్రాగునీరు అందేలా చూడాలని సూచించారు. గ్రామంలో ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి, తమ దృష్టికీ తీసుకువస్తే, వీలైనంత వేగంగా వాటిని పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేదలు ఇబ్బంది పడకూడదని సెప్టెంబరు 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో, పేదలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతో ఒకరోజు ముందే రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ల పంపిణీ ప్రారంభించామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఎంతోమంది పేదలు, దీర్ఘకాలిక రోగులు, దివ్యాంగులు ప్రభుత్వం ఇస్తున్న పింఛన్‌మీదే ఆధారపడి బ్రతుకుతున్నారని, వారికి సకాలంలో పింఛన్ అందజేయాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. ముఖ్యంగా దీర్ఘకాలంగా మంచానికే పరిమితం అయి కదలలేని పరిస్థితిలో ఉన్న రోగులకు, వారి ఇంటికి వెళ్లి పింఛన్ ఇచ్చి సేవ చేయడం తనకు ఎంతో సంతృప్తిని కలిగించిందని చెప్పారు. అలాంటి దీర్ఘ రోగులకు ప్రభుత్వం అందజేస్తున్న రు.15,000 కొంతవరకు ఊరటనిస్తుందని అన్నారు. పేదల కళ్లలో ఆనందం చూడటం కోసం ప్రతీనెలా ఒకటో తేదీన పేదల దినోత్సవంగా నిర్వహిస్తూ, వారి ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలన్నది రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్ణయమని తెలిపారు. ఒకటో తేదీన కేవలం పింఛన్ పంపిణీ చేయడమే కాకుండా, గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటామని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, తాశిల్దార్ రాజేశ్వర్రావు, ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎసి రవికుమార్, ఎపిఎం సులోచన, గ్రామ కార్యదర్శి అప్పలరాజు, ఇతర మండలస్థాయి అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దోపిడీ వద్దు ... వర్గీకరణే ముద్దు...

విశాలాంధ్ర -మెరకముడిదాం: ఆగష్టు 1వ తేదీన సుప్రీం కోర్టులి 7 మంది సభ్యుల ధర్మాశనం ఇచ్చిన తీర్పు పట్ల జిల్లా మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు కిల్లాడ సురేంద్ర బాబు మాదిగ హర్షం వ్యక్తం చేసారు. ఈ తీర్పు ద్వారా ఎస్‌సి ఉపకులాల లో విద్య, ఉపాధి, ఉద్యోగ, రాజకీయ రంగాలలో రిజర్వేషన్ వారి వారి జనాభా దామాషా ప్రకారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసుకునే అధికారం వచ్చింది.ఈ తీర్పు ద్వారా సామాజిక న్యాయం ఆయా వర్గాల ప్రజలకు అందుతుంది అని తెలియజేసారు.మా 30 సంవత్సరాల పోరాట ఫలితం ఈ తీర్పు. వర్గీకరణ వ్యతిరేఖ శక్తులకు విజ్ఞప్తి.. ఇంతవరకు ఐక్యత ముసుగులో అనుభవించింది చాలు, మిగతా ఎస్ సి మాదిగ,ఉపకులాలు అయినా మేము కూడా సామజికంగా,ఉద్యోగ,ఉపాధి వ్యాపార, విద్యా, రాజకీయ రంగాలలో అభివృద్ధి చెందేలా సహకారం అందించండి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వర్గీకరణ అమలుకు వెంటనే తగు చర్యలు చేపట్టాలి. సుప్రీం కోర్టు రాష్ట్రాలకు ఇచ్చిన అధికారం దృష్ట్యా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సామాజిక వర్గీకరణ ను అమలు చేసే ప్రక్రియ వేగవంతం చెయ్యాలి విజ్ఞప్తి చేస్తున్నం. ఐతే వర్గీకరణ అములు చేస్తాము అని ఇదివరకే ప్రకటించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి మరియు ఎన్డీఏ ప్రభుత్వం పెద్దలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ప్రక్రియ వేగవంతం చేసి రానున్న పోటీ పరీక్షల నోటిఫికేషన్ లలో వర్గీకరణ ను అమలుచేసే విధంగా చొరవ తీసుకోవలసిందిగా కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రతినిధి కిల్లాడ లక్ష్మణ రావు, రాజారావు,అరసాడ ప్రకాశం , కిల్లాడ మురళి, మామిడి అదియ్య పాల్గొన్నారు.

సత్య కళాశాల ఎన్‌సిసి కేడేట్స్ ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ :పట్టణంలో తోటపాలెం వద్ద ఉన్న సత్య డిగ్రీ & పీజీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు ఎన్‌సిసి కేడేట్స్ ఆగష్టు 19 నుండి 28 వరకు జరిగిన ఆర్మీ అటాచ్మెంట్ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ క్యాంప్ 61 ఆర్టిలరీ రెజిమెంట్, భువనపల్లి, సికింద్రబాద్ లో ఎన్‌సిసి డైరెక్టరేట్ ఆంధ్ర, తెలంగాణ ఆధ్వర్యంలో జరిగింది. దీనిలో కళాశాలకు చెందినఈ. భాస్కర్, జేయుఓ ర్యాంక్, ఆర్.చరణ్ తేజ, సిపిఎల్ ర్యాంక్, జి. కార్తీక్, సి పి ఎల్ ర్యాంక్ ఈ క్యాంప్‌లో విద్యార్థులకు ఆర్మీ ఆయుధాలను, ట్యాంకర్లు మొదలైన వాటిని చూపించి వాటి ఉపయోగాలను తెలియజేసారు. విద్యార్థులకు ఈ క్యాంప్ చాలా ఉపయోగపడుతుంది. వాళ్ళ సీ సర్టిఫికేట్ వరీక్షలో మార్కులు కూడా కలుస్తాయి. విద్యార్థులు క్యాంప్ పూర్తిచేసుకొని వచ్చిన తరువాత కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయిదేవ మణి, ఎన్‌సిసి ఆఫీసర్ కెప్టెన్ ఎం.సత్యవేణి , ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపునాయుడు విద్యార్థులను అభినందించారు.

పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన

విశాలాంధ్ర -బొబ్బిలి : రాష్ట్ర వ్యాప్తంగా శనివారం తెల్లవారు జామునే ప్రారంభమైన ఎన్టీఆర్ భరోసా సామాజిక ఫించన్ పంపిణీ కార్యక్రమం. కొన్ని ప్రాంతాలలో వర్షాలు పడుతున్న కూడా పెన్షన్ల పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు..రేపు సెలవు దినం కావటంతో, ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ చేయమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం లబ్దిదారుల ఇంటివద్దకే వెళ్ళి పింఛను కూటమి ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన) బొబ్బిలి మండలంలో సీహెచ్. బొడ్డవలస, పారది గ్రామాలలో పింఛను పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు తమ ప్రభుత్వం మాట ఇచ్చిన విధంగా ఇంటివద్దకే వచ్చి పింఛను ఇస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అల్లాడ భాస్కరరావు , బొబ్బిలి మండల టిడిపి అద్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ , బొడ్డవలస ఎంపిటీసీ ప్రతినిధి కునుకు శివ , బొడ్డవలస మాజీ సర్పంచ్ కునుకు కృష్ణమూర్తి , వెలగవలస సర్పంచ్ తమ్మిరెడ్డి సత్యం నాయుడు , వెలగవలస మాజీ సర్పంచ్ రెడ్డి సంజీవ నాయుడు , టిడిపి నాయకులు కునుకు వెంకటరమణ , నాగిరెడ్డి రామారావు మరియు సీనియర్ నాయకులు రెడ్డి సత్యం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో సెంచూరియన్ విద్యార్థులు పతకాల పంట



విశాలాంధ్ర-నెల్లిమర్ల: రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో ముగ్గురు సెంచూరియన్ విద్యార్థులకు 3 బంగారు, 3 వెండి పతకాలు లభించాయి. సెంచూరియన్ క్లబ్ విద్యార్థి వి.రమాదేవి సబ్ జూనియర్ విభాగంలో బంగారు పతకం, జూనియర్ స్థాయి పోటీల్లో వెండి పతకం సాధించింది. అలాగే సీనియర్ విభాగం పోటీల్లో బిబిఎ విద్యార్థి శ్రీలక్ష్మి బంగారు పతకం సాధించింది. మరో బిబిఎ విద్యార్థి శ్రీపాద శ్రీజ తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో యూత్ పోటీల్లో బంగారు, జూనియర్ విభాగంలో వెండి, సీనియర్ విభాగంలో మరో వెండి పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఛాన్సలర్ ప్రొఫెసర్ జీఎస్ఎన్ రాజు, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి, రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డిప్యూటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ఎస్ వర్మ వారికి అభినందనలు తెలిపారు. కోచ్ అర్జున్, స్పోర్ట్స్ అసిస్టెంట్ డైరెక్టర్ నారాయణ తదితరులు వారికి అభినందనలు తెలిపారు.

ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీని పరిశీలించిన కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి పట్టణం కస్పా వీధిలో శనివారం ఉదయం నుంచి జరుగుతున్న ఎన్టీఆర్ సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆకస్మికంగా పరిశీలించారు. పట్టణంలో గల కస్పా వీధిలో పెన్షన్లు పంపిణీ చేస్తున్న విధానాన్ని చీపురుపల్లి ఎంపీడీవో కే కృష్ణంరాజు తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పర్యవేక్షించారు. పెన్షన్లు అందు కుంటున్న మహిళను ఆయన ప్రశ్నించారు పెన్షన్ మొత్తం ఎంత ఇచ్చారు గతంలో ఎంత ఇచ్చేవారు ప్రస్తుతం ఎంత ఇచ్చారు.. పెన్షన్ల పంపిణీలో గతంకి ఇప్పటికీ ఉన్న వ్యత్యాసాలపై ఆయన ప్రశ్నించారు.. అలాగే పెన్షన్ల పంపిణీ ఏ మేరకు జరిగిందని ఎంపీడీవో రామకృష్ణం రాజును ఆయన ప్రశ్నించారు. చీపురుపల్లి మండలంలో 8723 ఫంక్షన్లకు డబ్బులు విత్డ్రా చెయ్యగా ఇప్పటికే 786 పెన్షన్లను పంపిణీ జరిగిందని వివరించారు. అంగవైకల్యం ఇతర వ్యాధులతో బాధపడుతున్న వారిలో 867 పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. మండలంలో గల 18 గ్రామ పంచాయతీల పరిధిలో ఇప్పటివరకు 90.06% పెన్షన్ల పంపిణీ పూర్తి చేశామని ఎంపీడీవో జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వివరించారు. చీపురుపల్లి మండలంలో పెన్షన్ల పంపిణీ విధానంపై జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే చీపురుపల్లి మండలంలో గల 18 పంచాయతీలలోనూ 8723 పెన్షన్లకి గాను 786 పెన్షన్లు పంపిణీ పూర్తి చేసినందుకు ఆయన ఎంపీడీవోని అభినందించారు... మిగిలిన పెన్షన్లను త్వరితగతన పూర్తి చేయాలని ఆయన ఎంపీడీవోని ఆదేశించారు.

జెఎన్‌టియు జివి లో వర్క్ షాప్

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : స్థానిక జేఎన్‌టియుజివి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో "కాన్సెప్చువల్ లెర్నింగ్ టెక్నిక్ " అనే అంశంపై వర్క్‌షాప్ ఏర్పాటు చేయబడినది. ఈ వర్క్‌షాప్ నకు రిసోర్స్ పర్సన్ గా ప్రొఫెసర్ జాస్తి ఆనంద్ చందూలాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తాము చేసే పనిలో సమగ్రత పాటించవలసినదిగా సూచించారు. మనం చేసే పనిని మనం పూర్తిగా తెలుసుకున్నప్పుడే అందులో నిపుణత సాధించగలమని, ఒక వ్యక్తి ఒక విషయాన్ని పూర్తిగా అవగాహన చేసుకున్నప్పుడే తాను చేసే పనిలో ప్రగతిని సాధించగలరని తెలిపారు ప్రస్తుత సమాజంలో ఉన్న అనేక సమస్యలు అవగాహన లోపం వలన ఏర్పడుతున్నాయని, విద్యార్థులు తమ చదువు పట్ల సమగ్రమైన అవగాహన పెంపొందించుకోవాలన్నారు .తద్వారా తాము చేసే పనిలో నిపుణత సాధించగలరని విద్యార్థులకు అవ గాహన కల్పించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సా హంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్. రాజేశ్వరరావు, వైస్-ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జె.నాగరాజు, వివిధ విభాగాల అధిపతులు, జెఎన్ టియుజివి పరిధిలో గల వివిధ ఇంజనీరింగ్ కళాశాలల నుండి అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు హాజరయ్యారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర-దత్తిరాజేరు : పచ్చదనం పెంపోధించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వన మహోత్సవంలో భాగంగా పెదమనాపురం అంగన్వాడీ కేంద్రం వద్ద శనివారం సూపర్ వైజర్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో కార్యకర్తలు వాణి గణపతి, రేణుక ముత్యాలమ్మ, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ఆదేశాల మేరకు ఇళ్ళ పట్టా మంజూరు

గుర్ల తహసిల్దార్ ఆదిలక్ష్మి

విశాలాంధ్ర-గుర్ల : గుర్ల లో పింఛన్ల పంపిణీ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ ను కలిసి కొండపల్లి సుమతి అనే మహిళ తనకు అర్హత ఉన్నా గత ప్రభుత్వంలో ఇళ్ళ పట్టా మంజూరు చేయలేదని విన్నవిస్తూ దరఖాస్తును సమర్పించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ అక్కడే ఉన్న తహసిల్దార్ ఆదిలక్ష్మికు నా పర్యటన లో మీరు రావద్దు , ఇక్కడే ఉండి ఈమె దరఖాస్తును పరిశీలించి వెంటనే పరిష్కరించండి అని ఆదేశించారు. తహ సిల్దార్ దరఖాస్తును పరిశీలించి అర్హత ఉందని గుర్తించి వెంటనే కొండపల్లి సుమతికి పట్టా ను అందజేసినట్లు తహసిల్దార్ ఆదిలక్ష్మి తెలిపారు.

20

తల్లి పేరు మీద ఓ చెట్టు... మన రేపటి కోసం

విశాలాంధ్ర-చీపురుపల్లి : ప్రతి తల్లి పేరు మీద ఓ చెట్టు నాటి మన రేపటితరాలను రక్షించు కోవాలన్నా ప్రభుత్వ పిలుపు మేరకు పట్టణంలోని రామాంజ నేయ కాలనీ అంగన్వాడీ సెంటర్ పరిధిలో కార్యకర్త బి .రాము ఆధ్వర్యంలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. అందు బాటులో గల నర్సరీల నుండి తీసుకున్న మొక్క లను అంగన్వాడీ సెంటర్ వద్ద నాటాలంటూ అధికారులు చేసిన సూచనల మేరకు మొక్కలు నాటుతున్నామని వివరించారు. రేషన్ తీసు కుంటున్న బాలింతరాలు నక్క హేమలత చేతులమీదుగా మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయమ్మ అనసూయమ్మ పలువురు తల్లిలు పాల్గొన్నారు.

పేదల పెన్నిధి చంద్రన్న...

విశాలాంధ్ర-చీపురుపల్లి: ఒకరోజు ముందే పెన్షన్ అందజేసి అవ్వతా తలతో పాటు పేదల పెన్నిధిగా తన పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సార్ధకత చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ముళ్ళు రమణ అన్నారు. శనివారం నాడు జరిగిన సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని రామాంజనేయ కాలనీలో శాసనసభ్యులు ఎన్నికల వెంకట్రావు సూచనల మేరకు ముల్లు రమణ పలువురు లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్షన్‌దారులు సెలవులు కారణంగా ఇబ్బందులు పడకుండా ఒక్కరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయడంతో అవ్వ తాతల మొహాల్లో చిరునవ్వులు చిందుతున్నాయి అన్నారు. తన సతీమణి ప్రాతినిధ్య వహిస్తున్న కుమరం పాలవలస పంచాయతీలో శ్రీ దుర్గా మల్లేశ్వరి ట్రస్టు ద్వారా అర్హులైన పేదలకు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున తన సొంత ఖర్చులతో పెన్షన్ అందజేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన వివరించారు ఈ కార్యక్రమంలో రామాంజనేయ కాలనీ స్థానిక పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ఏపీలో సామాజిక పెన్షన్ల పండుగ

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర ఎస్.కోట : "శృంగవరపుకోట మండలం ధర్మవరం గ్రామం లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా అవ్వా తాతలు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు ఇబ్బంది పడకుండా, శ్రీ ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు ఆదేశాలతో రేపు సెలవు కావడంతో లబ్ధి దారులు ఇబ్బంది పడకుండా ఒక్క రోజు ముందే పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చెయ్యడం జరిగిందని, ప్రతి ఒక్క ఇంట ప్రతి వారి మాట ఒకటే మాటగా ఉందని గతంలో ఎప్పుడు మాకు ముందుగా పెన్షన్లు ఇచ్చిన దాఖలాలు లేవని కానీ చంద్రబాబు నాయుడు గారు వచ్చినప్పటి నుంచి మాకు ప్రతి నెల ఇంటికి ఇస్తున్నారని ఆయన సహాయ సహకారాన్ని మాకు అందిస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందని ప్రతి పెన్షన్‌దారుడు సంతోషం పడటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కోట మండల ఎంపీపీ సండి సోమేశ్వరరావు, టీడీపీ నాయకులు లగుడు తిరుపతిరావు, ఎమ్మార్వో అరుణ కుమారి మరియు సచివాలయ సిబ్బంది కూటమి నాయకులుకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు మంజూరు

ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల : కూటమి ప్రభుత్వం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పింఛన్లు మంజూరు చేస్తుందని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి అన్నారు. మండలంలోని మొయిద గ్రామంలో ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్ బాబుతో కలిసి శనివారం ఆమె పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటో తేదీన లబ్ధిదారులకు పింఛన్లు అందజేయాలన్నది తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. గ్రామాభివృద్ధికి సహకారాన్ని అందించాలని ఎమ్మెల్యే మాధవిని ఎమ్మెల్సీ సురేష్ బాబు కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జి గిరిబాల, తహసీల్దార్ సుదర్శనరావు, ఎంపీటీసీ సభ్యుడు పెనుమత్స సంతోష్ బాబు, ఎన్డీయే కూటమి నాయకులు సువ్వాడ రవిశేఖర్, గేదెల రాజారావు, కడగల ఆనంద్ కుమార్, అవనాపు సత్యనారాయణ, రవ్వా నాని, యడ్ల గోవింద్, ఎంఎం నాయుడు, గదల అచ్చంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ పంపిణీలో పాల్గొన్న విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున

విశాలాంధ్ర-డెంకాడ: ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో భాగంగా డెంకాడ మండల పంచాయతీలో ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున నెల్లిమర్ల నియోజవర్గ టిడిపి ఇన్చార్జి కర్రోత్తు బంగారు రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు కొందరు లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో పెన్షన్ అందుతున్న విధానంపై వారిని అడిగి తెలుసుకున్నారు ఒకటవ తారీకు అధికారులకు సెలవు దినం అవటం వలన ఒకరోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేస్తున్నట్లు లబ్ధిదారులకు తెలియజేశారు పెన్షన్ దారులు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ సీనియర్ నాయకులు కంది చంద్రశేఖర రావు డెంకాడ మండలం మాజీ జడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ డెంకాడ మండల పార్టీ అధ్యక్షులు పల్లె భాస్కర్ రావు విజయనగరం పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కలిదిండి పాణిరాజు మాజీ సిహెచ్ సి ఛైర్మన్ దంతులూరి ప్రదీప్ రాజు డెంకాడ మండల సెక్రటరీ కొయనేని రమణ డెంకాడ ఎంపీటీసీ కొరాడ కుమారి పంచాయతీ సెక్రటరీ నాగలక్ష్మి తులసి మాజీ ఎంపీటీసీ చలుమూరి మహేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు పైడినాయుడు, మాజీ పార్టీ అధ్యక్షులు సబ్బవరపు సూరినాయుడు జనసేన, బిజెపి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్, సెక్షన్ ఇన్‌చార్జిలు, కార్యకర్తలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరించిన ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు అశోక్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక అశోక్ బంగ్లా వద్ద ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన లోగోను అశోక్ బంగ్లాలో మాజీ కేంద్ర పౌరవిమానయాన శాఖమంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యలనగరంగా పేరుగాంచిన విజయనగరంలో స్వతంత్ర సంగ్రామంలో ఉజ్వల చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ 49వ రాష్ట్ర మహాసభలు నవంబర్ 27 నుంచి 30 వరకు జరుపుకోవడం అభినందనీయమన్నారు. విద్య అనేది మనిషి జ్ఞానాన్ని పెంపొందించి సమాజంలో అసమానతలకు, అన్యాయాలను, దోపిడీలను, ఎదిరించడంతో పాటు సామాజిక రుగ్మతలపై పోరాడడం ద్వారా ఒక నూతన సమాజాన్ని ఆవిష్కరించేందుకు కృషి చేయాలని ఏఐఎస్ఎఫ్ ప్రజాస్వామిక దేశంలో అందరికీ విద్యా ,వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించాలని పోరాటం చేయాలన్నారు. అనంతరం రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షులు వి. కామేశ్వర రావు మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో విద్యా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని దేశ చరిత్రలోనే అశేష త్యాగాలతో పోరాటంలో పాల్గొన్న విద్యార్థి సంఘం అని నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలని , ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో సమస్యలు పరిష్కారం చేయాలని అనేక పోరాటాల్లో ఏఐఎస్ఎఫ్ ప్రథమంలో నిలిచిందన్నారు. ఈ తరుణంలో విజయనగరంలో జరుగుతున్న 49వ రాష్ట్ర మహాసభలు అనేక తీర్మానాలకు, నూతన నాయకత్వానికి ఉత్తేజం నింపే వేదిక కాబోతుందని మహాసభ జయప్రదంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డి. జగదీష్, టిడిపి పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు కిమిడి నాగార్జున సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు రంగరాజు, విశాలాంధ్ర బుక్ స్టోర్ మేనేజర్ ఇబ్రహీం , ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు జి. ఫణీంద్ర, ఎస్.నాగభూషణం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బాబ్జి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పి. గౌరీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ లో పాల్గొన్న కలెక్టర్

కంట్రోల్ రూమ్ నుండి పించన్ల పంపిణీ పరిశీలన

విశాలాంధ్ర-విజయనగరం: ఎస్.టి.ఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో శనివారం జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ గుర్ల, గరివిడి, చీపురుపల్లి మండలాల్లో పాల్గొన్నారు. గుర్లలో లబ్ది దారులకు పించన్ అందజేశారు. లబ్దిదారులతో మాట్లాడుతూ గత నెల ఎంత పించన్ అందింది అని ప్రశ్నించారు. పాత బకాయితో కలిపి 7 వేలు అందజేశారని వారు తెలిపారు.గరివిడి మండలం కొండపాలెంలో, చీపురుపల్లి లో పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు పించన్ల పంపిణీ ఇంకా ఎన్ని మిగిలాయని ప్రశ్నించారు. 10 గంటల లోపల మొత్తం పంపిణీ జరగాలని ఎంపిడిఓ లకు ఆదేశించారు. అనంతరం కలెక్టర్ ప్రధాన కేంద్రానికి చేరుకొని డిఆర్‌డిఎలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నుండి జిల్లా అంతటా జరుగుతున్న పంపిణీ తీరును పరిశీలించారు. 10 గంటలకే రాష్ట్రం లో పించన్ల పంపిణీ లో విజయనగరం జిల్లా 2 వ స్థానం లో ఉందని, మొదటి స్థానానికి వచ్చేలా చూడాలని తెలిపారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సి.ఈ.ఓ శ్రీధర్ రాజా, గుర్ల ఎం.పి.డి.ఓ కళ్యాణి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, చీపురుపల్లి ఎం.పి.డి.ఓ రామకృష్ణరాజు, కంట్రోల్ రూమ్ లో డి.ఆర్.డి.ఎ పి.డి కళ్యాణ చక్రవర్తి, ఎపిడి సావిత్రి, డిపిఎం లు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కంపెనీ చేపట్టిన మంత్రి కొండపల్లి

విశాలాంధ్ర-బొండపల్లి : ఎన్టీఆర్ పెన్షన్ భరోసా పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం 6 గంటలకు మండలంలోని గొట్లాం గ్రామంలో రాష్ట్ర ఎం ఎస్ ఎం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు ప్రభుత్వ సిబ్బందితో కలిసి పెన్షన్ దారుల ఇంటింటికి వెళ్లి పెన్షన్లను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ ఒకటి నేడు సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే ఆగస్టు 31 న పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వ నిర్ణయం మేరకు అందరిని అప్రమత్తం చేయడం జరిగిందని అన్నారు శనివారం పెన్షన్లు తీసుకొని వారికి సెప్టెంబర్ 2న ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు ప్రభుత్వ మందస్తు కార్యాచరణ అమలు చేయడం వలన పెన్షన్దారులు సంతృప్తి వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రజలకు సామాజిక న్యాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బొండపల్లి మండల టిడిపి నాయకులు బొద్దు ఉమామహేశ్వరరావు మండల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ మాజీ జడ్పిటిసి బండారు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాలపై దృష్టి సారించండి

ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకరరావు

విశాలాంధ్ర-విజయనగరం: దుంబ్రి గూడ మండలం. జామిగూడ గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం ఫుడ్ పాయిజన్ జరిగిన విద్యార్థినులు అనారోగ్యంకి గురైన విషయం తెలుసుకున్న ఏపీ ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డి.వి.జి శంకరరావు. జిల్లా అధికారులతో,వైద్యులుతో మాట్లాడారు. అలానే వారికి దగ్గర ఉండి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.. ఇకపై ఇటువంటి సంఘటనలు పాఠశాలలలో, వసతి గృహాల్లో జరగకుండా పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు.

నగరపంచాయతీలో సమస్యలను గుర్తించాలి : ఎమ్మెల్యే లోకం నాగ మాధవి

విశాలాంధ్ర-నెల్లిమర్ల: నగరపంచాయతీలోని 20 వార్డులలో సమస్యలను సెప్టెంబర్ 20 లోగా గుర్తుంచాలని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి చెప్పారు. ఛైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన శనివారం నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జర్జాపుపేట వాటర్ ట్యాంక్ మెట్ల నిర్మాణానికి రూ. 2.85 లక్షలు, రెల్లి వీధిలో గోటి పూడ్చడానికి రూ. 85 వేలు, కలవులు పూడికతీత రూ.4 లక్షలు కేటాయిస్తూ కౌన్సిల్ తీర్మానం చేసింది. నగర పంచాయతీ ఆదాయాన్ని పెంచే మార్గాలను అధికారులు పెంచాలని ఆదేశించారు. నగర పంచాయతీలో వీధి లైట్స్ నిరంతరం వెలగాలని చెప్పారు. సమావేశంలో వైస్ చైర్మన్లు రామారావు, కారుకొండ కృష్ణ, ఇంచార్జ్ కమిషనర్ విశ్వేశరరావు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

స్నేహ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు బట్టలు పంపిణీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: శృంగవరపుకోట పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు అట్లూరి శ్రీ వెంకట్రావు , కార్యదర్శి మంధా సుబ్బారావుల ఆధ్వర్యంలో ఎస్ కోట పంచాయతీలో పనిచేస్తున్న 71 మంది పారిశుధ్య కార్మికులకు అమెరికాకు చెందిన ఎన్ఆర్ఐ చి" చావా అక్షజ్ మరియు అహనా,మ%శీ%థా సంధ్యల సౌజన్యంతో ఎస్ కోట పంచాయతీ కార్యాలయము నందు బట్టలు, స్వీట్స్ ను పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది . అనంతరం స్నేహ స్వచ్ఛంద సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ఆకర్షితురాలై మంధా సంధ్య స్నేహ మెంబర్ గా జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో స్నేహ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు విన్నకోట శ్రీరామ్మూర్తి, పొట్నూరు శ్రీరాములు, ప్రసాద్, ఎం. ప్రకాష్, హరీష్, స్నేహ స్వచ్ఛంద సంస్థ కోశాధికారి కె .గణేష్, కొమ్మిజు శ్రీను, మద్దుల శ్రీను,పండు,లు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామీణ వైద్యులు

విశాలాంధ్ర-వంగర: వంగర పోలీస్‌స్టేషన్ కు ఇటీవల నూత నంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎస్సై షేక్ శంకర్ కు శనివారం

ఉత్తరాంధ్ర సామాజిక గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉగిరిముత్యాలరావు. వంగర మండల గ్రామీణ వైద్య సంఘ అధ్యక్షులు సిర్లిరాజారావు.ఉపాధ్యక్షులు కాబోతుల శ్రీనివా సరావు. లు ఇటీవల నూతనంగా జాయిన్ అయిన వంగర మండల ఎస్సై షేక్ శంకర్‌కు గ్రామీణ వైద్యులు మర్యాదపూర్వకంగా కలసి సాలువాతో సత్కరించి పుష్ప గుత్యాన్నిఅందించారు. వీరితోపాటు గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా మెగా వైద్య శిబిరాన్ని, కేన్సర్ పరీక్షలు, కేన్సర్ పై అవగాహనా కార్యక్రమాన్ని శనివారం 19వ డివిజన్,లంకాపట్నం, సామాజిక భవనంలో.. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం%డ%బ్లడ్ డోనర్స్ క్లబ్, మరియు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో జిల్లా చిరంజీవి యువత ప్రతినిధి, జనసేన పార్టీ యువ నాయకులు రౌతు కుమార్ నిర్వహించారు. ఈసందర్భంగా చిరంజీవి యువత అధ్యక్షుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) మాట్లాడుతూ ప్రజల్లో ఆరోగ్యం పట్ల, కాలాన్ని బట్టి వచ్చే వ్యాధుల పట్ల, కేన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో 19వ డివిజన్, లంకాపట్నంలో ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, జనసేనాని పవన్ కళ్యాణ్, పార్టీ సిద్ధాంతాల ఆలోచనా విధానాన్ని మరింత ప్రజల్లోకి తీసుకెళ్లేందుకే వారోత్సవాల పేరుతో రోజుకో కార్యక్రమాన్ని చేపడుతున్నామని, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా జనసేనాని, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.విజయనగరం క్వీన్ ఎన్.ఆర్.ఐ హాస్పిటల్ సిబ్బంది,విశాఖపట్నం ఒమేగా కేన్సర్ హాస్పిటల్ కు చెందిన సిబ్బంది వైద్య సేవలు అందించిన ఈ శిబిరంలో సుమారు రెండు వందలమంది ప్రజలు వినియోగించు కున్నారు. అవసరమైన రోగులకు మందులు ఉచితంగా పంపిణీ చేసారు.కార్యక్రమంలో లంకాపట్నం జనసైనికులు బంగారి జగదీష్, చెన్నా యల్లారావు, పొట్నూరు రఘు,బంగారీ రమేష్, బోశెట్టి లక్ష్మణ్ రావు, రౌతు రామ్ కుమార్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు లాలిశెట్టి రవితేజ, తదితరులు పాల్గొన్నారు.

గుర్లలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేసిన కలెక్టర్



విశాలాంధ్ర-గుర్ల: మండల కేంద్రం లో కలెక్టర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలువురు లబ్ధిదారులకు శనివారం పింఛన్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా లబ్ధిదారితో మాట్లాడి వారి అభిప్రాయం తెలుసుకున్నారు. సంబంధింత అధికారులు నేరుగా లబ్ధిదారులు ఇళ్లకు వెళ్లి పింఛన్ పంపిణీ చేయాలని సూచించారు. ఎంపీడీవో కళ్యాణి, తాసిల్దార్ ఆదిలక్ష్మి ఉన్నారు.

హెల్మెట్ ధారణతో ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి

ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని వాహనదారులకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ పిలుపునిచ్చారు. రహదారి భద్రత చర్యల్లో భాగంగా. శనివారం విజయనగరం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు "హెల్మెట్ అవగాహన ర్యాలీ"గా పట్టణం ఆర్టీసి కాంప్లెక్స్ నుండి కోట జంక్షన్ మీదుగా కొత్తపేట జంక్షన్, రింగు రోడ్డు మీదుగా తిరిగి ఆర్టీసి కాంప్లెకు వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరై, హెల్మెట్ అవగాహన ర్యాలీని, జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూదిచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం, ప్రతి నెలలో చాలామంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలపాలై, గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా హెల్మెట్ ధరిస్తే, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పటికీ చిన్న చిన్న గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే పరిస్థితులు ఉంటాయన్నారు. హెల్మెట్ ధరించుట వలన కలిగే లబ్ధిని వాహనదారులకు వివరించి, హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించి, ప్రతీ ఒక్క వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చేయాలనే సంకల్పంతో జిల్లా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు. జిల్లాలో ప్రతీ పోలీసు స్టేషను పరిధిలో ప్రజలకు హెల్మెట్ ధారణ పట్ల అవగాహన కల్పించేందుకు అవగాహన ర్యాలీలు చేపడతామన్నారు. ముందుగా ప్రజలందరికి హెల్మ్ ధారణ పట్ల అవగాహన కల్పించి, వారిలో చైతన్యం వచ్చే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. తదనందరం, ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని యెడల ఆ వాహనదారులపై ఎం.వి.నిబంధనలు ప్రకారం అపరాధ రుసుం విధిస్తామని తెలిపారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకువస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుంబాలు వీధిన పడకూడదన్నారు. అతివేగం ప్రమాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసు శాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను కోరారు.ఈ అవగాహన కార్యక్రమంలో విజయనగరం డిఎస్పీ ఆర్.గోవిందరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, ఎస్బి సిఐలు కే.కే.వి.విజయనాద్, ఎ.వి.లీలారావు, విజయనగరం 1వ పట్టణ సిఐ ఎస్.శ్రీనివాస్, 2వ పట్టణ సిఐ టి.శ్రీనివాసరావు, భోగాపురం రూరల్ సిఐ జి.రామకృష్ణ, మహిళా పిఎస్ సిఐ ఈ నర్సింహమూర్తి, రిజర్వు ఇన్స్పెక్టర్లు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీసు సిబ్బంది, ఎన్.సి.సి. విద్యార్థులు మరియు సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఒక్కరోజులో 97శాతం పింఛన్లపంపిణీ

విశాలాంధ్ర-జామి: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 31 వతేదీన పింఛన్లు పంపిణీ చేయాలని అధికారికంగా నిర్ణయించడంతో మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పింఛన్లపంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని సచివాలయాల ఉద్యోగులు, ఇతర పర్యవేక్షణాధికారిలు సంయుక్తంగా లబ్ధిదారుని ఇంటి వద్దకు వెళ్ళి పింఛన్లు అందజేసారు. మండలంలోని మొత్తం అన్నివిభాగాలు కలిసి 9,204 పింఛన్లను పంపిణీ చేయాల్సి ఉంది. ఇందుకోసం రూ.3,78,81,000 లను ఎంపిడివో ఎం.సతీష్ ఆద్వర్యంలో సిబ్బంది సిద్ధం చేసారు. అయితే శనివారం సాయంత్రం నాటికి రూ.3,66,86,500లను పంపిణీ చేశారు. మొత్తం 97శాతం పింఛన్ల పంపిణీ పూర్తి అయినట్లుగా అధికారులు తెలిపారు. మిగిలిన వారంతా స్థానికంగా లేకపోవడంతో ఇవ్వలేకపోయామన్నారు. సోమవారం మిగిలిన వారికి పింఛన్లును ఇవ్వడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. అయితే వర్షం ఎడతెరిపి లేకుండా కురుస్తుండడంతో పలుగ్రామాలలో సచివాలయాలు, పంచాయతీ భవనాలు, రామాలయాలు వద్దకు లబ్ధిదారులను రప్పించి పింఛన్లు ఇచ్చారు.

విధి నిర్వహణలో విలువలు, కష్టపడే తత్వం ఉద్యోగులకు గుర్తింపు తెస్తాయి

అదనపు ఎస్పీల వీడ్కోలు సభలో ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖలో పరిపాలన, ఆర్మ్ డ్ రిజర్వు విభాగాల్లో అదనపు ఎస్పీలుగా పని చేసిన వ్యక్తులు ఒకేసారి జిల్లా నుండి నిష్క్రమించడం తనకు పరిపాలన పరంగా ఇబ్బంది కలిగిస్తుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తున్న అదనపు ఎస్పీ (పరిపాలన) అస్మా ఫర్హీన్ సిఐడి విభాగంకు బదిలీ కావడం, అదనపు ఎస్పీ (ఆర్మ్డ రిజర్వు) ఎం.ఎం. సాల్మన్ ఉద్యోగ విరమణ చేయడం వలన పరిపాలన పరంగా జిల్లా పోలీసుశాఖకు కొంత ఇబ్బందేనన్నారు. ఇరువురు పోలీసు ఉద్యోగులకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీడ్కోలు సభకు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - అదనపు ఎస్పీ (పరిపాలన)గా పని చేసిన అస్మా ఫర్హీన్ ఎంతో అంకిత భావంతోను, విలువలతోను, కష్టపడేతత్వంతో పని చేయడం తాను బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే గమనించానన్నారు. ఇటువంటి మంచి లక్షణాలు కలిగిన వారు తప్పనిసరిగా ఉన్నత స్థితిలో చూస్తామన్నారు. కొత్తగా జిల్లా బాధ్యతలు స్వీకరించిన తనకు అదనపు ఎస్పీగా అస్మా ఫర్హీన్ మరికొంత కాలం పనిచేస్తే, తనకు జిల్లా పోలీసుశాఖ పరిపాలనలో కొంత సహాయంగా ఉండేవారన్నారు. అస్మా ఫర్హీన్ ఎన్నికల నిర్వహణలోను, జిల్లా పోలీసుశాఖ చెందిన ఫైల్స్ క్లియర్ చేయడంలోను, పోలీసు అతిథి గృహాన్ని, ఎస్పీ క్యాంపు కార్యాలయ అభివృద్ధి పనులను పూర్తి చేయడంలో ఎంతో చక్కగా పని చేసారని ఆమె సేవలను కొనియాడారు. అదే విధంగా సాయుధ పోలీసు దళంలో అదనపు ఎస్పీగా పని చేసిన ఎం.ఎం.సాల్మన్ స్పోర్ట్స్ పర్సన్ గా, ఆర్మ్ డ్ రిజర్వు రూల్స్, రెగ్యులేషన్స్ తెలిసిన వ్యక్తిగా అందరికీ రోల్ మోడల్ గా నిలిచారన్నారు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికీ విధుల పట్ల ఎంతో అంకితభావాన్ని కనబర్చి, ఇటీవల ముగిసిన స్వాతంత్ర్య దినోత్సవ పరేడ్ చక్కగా నిర్వహించడంలో చక్కని ప్రతిభను కనబర్చారన్నారు. ఉద్యోగ విరమణ తరువాత సమయాన్ని ఆరోగ్యం మెరుగుపర్చు కొనేందుకు కృషి చేయాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సూచించారు.అనంతరం, బదిలీ, ఉద్యోగ విరమణ చేసిన ఇద్దరు అదనపు ఎస్పీలు అస్మా ఫర్హీన్ ఎం.ఎం.సాల్మన్ లను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఘనంగా సత్కరించి, సాలువలతోను, జ్ఞాపికలను అందజేసి, వీడ్కోలు పలికారు. అదనపు ఎస్పీ (పరిపాలన) అస్మా ఫర్హీన్, అదనపు ఎస్పీ (ఆర్మ్ డ్ రిజర్వు) ఎం.ఎం.సాల్మన్ మాట్లాడుతూ - విధి నిర్వహణలో తమకు సహకరించిన జిల్లా ఎస్పీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, డిటిసి డిఎస్పీ ఎం.వీరకుమార్, ఎస్బీ సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఎ.వి.లీలారావు, డిసిఆర్బీ సిఐ జె.మురళి, మహిళా పిఎస్ సిఐ ఈ.నరసింహ మూర్తి, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, టి.భగవాన్, పోలీసు కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరరావు, వెంకటలక్ష్మి, పోలీసు అసోసియేషన్ అడహక్ సభ్యులు కే.శ్రీనివాసరావు, పలువురు ఆర్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

కేంద్రం ప్రకటించిన యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు. కే విజయ్‌గౌరి

విశాలాంధ్ర-బొబ్బిలి : ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులను ద్రోహం చేసే ఏకీకృత పెన్షన్ పథకం ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విజయగౌరి అన్నారు. శనివారం తహశీల్దార్ కార్యాలయం వద్ద యుటిఎఫ్వర్యంలో పాత పింఛను విధానం అమలు చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. మరల అధికారంలోనికి వచ్చిన కేంద్ర ప్రభుత్వం పాతపెన్షన్ అమలు చేయకుండా సిపిఎస్ కంటె ప్రమాదకరమైన యుపిఎస్ ను తీసుకురావడం అంటే ప్రపంచ మార్కెట్లో బడా వ్యాపారులకు అప్పనంగా పెన్షన్ నిధులను వారి వ్యాపారం కోసం పెట్టుబడి పెడుతుందని అన్నారు. ఇక్కడ రాష్ట్రంలో గ్యారంటీ పెన్షన్ పథకాన్ని కూడా రద్దుచేయాలని డిమాండ్ చేశారు.పెన్షన్ పథకాలను రక రకాల పథకాలను తెచ్చి ఇవే పాత పెన్షన్ కు ప్రత్యామ్నాయం అనడం దుర్మార్గం అని అన్నారు.జిల్లా సహాధ్య క్షులు ప్రసన్న కుమార్ మాట్లాడు తూ పాత పెన్షన్ పథకం తప్ప వేరే పథకాలను అంగీకరించబోమని అన్నారు. యుపిఎస్ వలన జరిగే నష్టాలను వివరించారు.ఈ నిరసన కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆనెం శ్రీనివాస్, సత్యన్నారాయణ, స్వామి నాయుడు, వెంకటరావు, బొబ్బిలి మండలం, పట్టణం ,రామభద్రపురం,బాడంగి మండలాల నాయకులు బత్తుల శ్రీనివాస్,మహేష్, కృష్ణ దాసు, రాధాకృష్ణ, స్వామి నాయుడు, నాగేశ్వరరావు, రామారావు లు తహశీల్దార్ ఎం శ్రీను కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

ఒక్కరోజు ముందే పింఛన్లు పేదలకు అందించాం...

ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు

అర్హులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-గుర్ల: ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు అర్హులకు స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు శనివారం పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన ఇవ్వవలసిన పెన్షన్ రేపు ఆదివారం కావడంతో ఒక్కరోజు ముందుగానే టిడిపి కూటమి మండల నాయకులు మరియు అధికారులతో కలిసి ఎమ్మెల్యే కళావెంకటరావు మండలంలో గరికివలస, కోటగండ్రేడు, కలవచర్ల పంచాయితీలో అర్హులకు ఇంటింటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేశారు.ఎమ్మెల్యే కళావెంకటరావు మాట్లాడుతూ.ఒకరోజు ముందే పింఛన్లు పేదలకు అందించడం జరిగింది.పింఛన్లు అందుకున్న పేద ప్రజలు ఎంతో సంతోషంగా ఉందని చెప్పడం చాలా సంతృప్తిని ఇచ్చిందన్నారు.ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన ఆత్మ సంతృప్తి అని అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర టీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్ని సన్యాసినాయుడు,టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మహేశ్వరరావు, ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపకులు డాక్టర్ సుంకరి రమణమూర్తి, ఆయా గ్రామాల కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ..

కరాటే పోటీల్లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్పోర్ట్స్ ఆథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇటీవల నిర్వహించిన కరాటే పోటీలలో పట్టణానికి చెందిన శ్రీ గురుదత్త పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ పోటీల్లో విజేతలు అయినపి.హేమంత్ కు వెండి పతకం,శివ గణేష్ కు బంగారు పతకం లభించాయి. శని వారం పాఠశాల లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీరిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. వీరికి చక్కటి తర్ఫీదు ఇచ్చిన కోచ్ కె.సంతోష్ కుమార్ ను, గురుదత్త స్కూల్ డైరెక్టర్ లు, ప్రధానోపాధ్యాయులు పి.పద్మ ప్రశంసించారు.

ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి సందర్భంగా మహారాజ కళాశాలలో ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ కెవిఎల్ఎన్ శాస్త్రి పూలమాలలు వేశారు. ఆయనతో పాటు అధ్యాపకులు సిహెచ్, రాజ్యలక్ష్మి, ఎకె.మహా లక్ష్మి, రాధాకృష్ణ, సీనియర్ సూపరిం టెండెంట్ ప్రసాదరావు పట్నాయక్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ శాస్త్రి మాట్లాడుతూ హరికథారంగానికి ఆదిభట్లచేసిన సేవలుతెలియచేసారు.నేటికి ఆదిభట్ల రచించిన రామచంద్ర సీతామనోహర కీర్తన ప్రార్థనగా కళాశాలలో గానం చేస్తున్నట్లు తెలిపారు.

వృద్ధాశ్రమానికి వితరణ

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం రాయవలసి రోడ్డు నందు గల శ్రీ బాపూజీ వృద్ధాశ్రమం నాకు దాతలు నగదు కిరాణా సామాన్లు వితరణగా ఇచ్చారు. శ్రీ బాపూజీ వృద్ధాశ్రమం నిర్వాహకుడు కోట్ల లక్ష్మణరావుకు చీపురుపల్లి పట్టణానికి చెందిన వ్యాపారవేత్త పొట్నూరు నరసింహారావు తన అల్లుడు కుమార్తె ప్రణవి పెళ్లిరోజు పురస్కరించుకొని వెయ్యి రూపాయలు నగదును వితరణగా అందజేశారు. అలాగే విశ్రాంతి ఉపాధ్యాయుడు రెడ్డి సత్యనారాయణ తన భార్య జ్ఞాపకార్థం 5000 రూపాయలు విలువ గల కిరాణా సామాన్లను వితరణగా అందజేశారు.. ఈ కార్యక్రమంలో రెడ్డి సత్యనారాయణ పుట్నూరు నర్సింగరావు వృద్ధాశ్రమం నందు గల వృద్ధులు నిర్వాహకుడు కోట్ల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు, లోకేష్ ల ప్రశంస.....

విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కార్యక్రమాలను, పార్టీ ఆశయాలను, తన సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లడంలో నియోజకవర్గంలోనే టాప్గా నిలిచిన చీపురుపల్లి మండలం గొల్లల ములగాం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గడే సన్యాస అప్పలనాయుడుకు ఆ పార్టీ ప్రధాన అధ్యక్షులు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి మంత్రి నారా లోకేష్ నుండి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఆరు లక్షల 26 వేల పాయింట్లతో ప్రథమ లిస్టులో నిలిచిన గడి సన్యాస అప్పలనాయుడు సేవలను అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మంత్రి నారా లోకేష్ స్వయంగా సంతకాలు చేసిన ప్రశంస పత్రాన్ని చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు చేతులమీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా కళా వెంకటరావు మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ విస్తృత అభివృద్ధికి యువత ముందుకు రావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సన్యాసి అప్పలనాటి సేవలు పార్టీకి అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారుడు కిమిడి మల్లిక్ నాయుడు, స్థానిక నాయకులు మాజీ ఆర్ఎస్ఎస్ చైర్మన్ దన్నాన రామచంద్రుడు, రౌతు కామ నాయుడు, గరివిడి మండల నాయకులు పయల బలరాం, హరిపాక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెల్‌నెస్ సెంటర్ ప్రారంభించి వదిలేసారు..!

విశాలాంధ్ర-జామి: ప్రస్తుతం నూతనంగా భవనం కట్టాలంటే ఎంత ఖర్చుతో కూడిన పనో అందరికీ తెలుసు. ప్రభుత్వ భవనాలు అంటే అందరికీ చులకన భావమే.. మన సొమ్ముకాదని అందరూ భావిస్తుంటారు. అందుకు ఉదాహరణే కుమరాం గ్రామంలోని వెల్‌నెస్ సెంటర్ భవనం. ఈభవనాన్ని రూ.25లక్షలతో సుందరంగా నిర్మించారు. కానీ కొద్ది రోజులు కూడా ఇందులో సిబ్బంది ఉండలేకపోయారు. కారణాలు ఏమైనా సరే. ఒక శాఖకు భవనం నిర్మించి ఇస్తే అది వినియోగించడం వారి బాధ్యత. కానీ ఈ వెల్‌నెస్ సెంటర్ కుమరాం గ్రామంలో కాకుండా ఫ్యాక్టరీ క్వార్టర్లు ఉన్న కళ్యాణనగర్‌లో నిర్మించడంతోపాటు గ్రామానికి దూరంగా ఉండడంతో సిబ్బంది అక్కడకు వెళ్ళడం లేదని చెబుతున్నారు. అటువంటి సమయంలో ఈభవనాన్ని వేరే శాఖకు కేటాయిస్తే భాగుంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

అధిష్టానం నమ్మకాన్ని నిలబెట్టుకుంటా..

టీడీపీ బీసీ సాధికారత జిల్లా కన్వీనర్ అప్పలనాయుడు

విశాలాంధ్ర -బాడంగి: తెలుగుదేశం పార్టీ పటిష్టతకు మరింత కృషి చేస్తానని టీడీపీ బీసీ సాధికారత జిల్లా కన్వీనర్ కొల్లి అప్పలనాయుడు తెలిపారు. మన టీడీపీ యాప్ ద్వారా కంటెంట్ ను షేర్ చేయడంలో ప్రథమ స్థానంలో నిలిచిన తనను గుర్తించి అభినందించిన పార్టీకి రుణపడి ఉంటానని పేర్కొన్నారు. శనివారం బొబ్బిలిలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బేబీ నాయన చేతుల మీదుగా ప్రశంసా పత్రం, మెమొంటో అందుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. మునుపటి లాగే పార్టీ ఉన్నతికి శక్తివంచన లేకుండా కష్టపడ్డానని పేర్కొన్నారు. పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు. మన టిడిపి యాప్ లో మొత్తం 14 క్యాటగిరిలకు గాను 12 క్యాటగిరిలను ఇప్పటికే పూర్తి చేశానని.. మిగతా రెండు త్వరలో పూర్తి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారికి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ గారికి, మంత్రులు నారా లోకేష్, కొండపల్లి శ్రీనివాస్ గారికి, ఎమ్మెల్యే బేబీ నాయన మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు కృతజ్ఞతలు తెలిపారు.

రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆర్ రామారావు

విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షునిగా చీపురుపల్లికి చెందిన ఆర్. రామారావు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. విజయ నగరంలోని పింఛన్ల సంఘం భవనంలో శనివారం జరిగిన జిల్లా రేషన్ డీలర్ల సంఘ సమావేశంలో నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవమైనది. విజయనగరం జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. రాష్ట్ర అధ్యక్షుడు డి. మాధవరావు, జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రామారావు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. రేషన్ డీలర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డి మధుసూదన్ రావు జిల్లా అధ్యక్షుడు సిహెచ్ రామారావు ఆధ్వర్యంలో జరిగిన జిల్లా కమిటీ ఎన్నికల్లో జిల్లా ఉపాధ్యక్షుడిగా రామారావుని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా కార్యవర్గ సభ్యులు, డీలర్లు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షునిగా రామారావు

విశాలాంధ్ర-రామభద్రపురం: జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షులుగా రామభద్రపురం గ్రామానికి చెందిన చౌక్కాపు రామారావు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఆయన తెలిపారు. విజయనగరంలో ఏపీ భవన్లోశనివారం జరిగిన డీలర్ల సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు ది వి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం మాట్లాడారు. డీలర్లకు ఏ సమస్య వచ్చినా పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వము డీలర్ల సంక్షేమానికి కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఓపెన్ కౌన్సెల్లింగ్ ద్వారా మిగిలిన యుజీ సీట్ల భర్తీ

సిటియు వైస్ చాన్సలర్ టీ.వి. కట్టిమని

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరంలో ఉన్న కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ద్వారా అందిస్తున్న వివిద అండర్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్ బిఎస్సీ కెమిస్ట్రీ, బిఎస్సీ బొటని, బిఎస్సీ జియాలజీ, బిఎస్సీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజన్స్, బీబీఏ టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్మెంట్ లలో అడ్మిషన్ కొరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను మొదటి కౌన్సెల్లింగ్ ద్వారా నింపగా వివిధ కేటగిరీలలో మిగిలిన సీట్ల ను భర్తీ చేయడానికి 'ఓపెన్ కౌన్సెల్లింగ్' ను సెప్టెంబర్ 6 వ. తారీఖున నిర్వహిస్తామని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని తెలిపారు. ఓపెన్ కౌన్సెల్లింగ్ ద్వారా అడ్మిషన్ పొందగోరె వారు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఏ)నిర్వహించిన సి యు ఈ టి (యు జి) పరీక్ష రాసిన వారు, లేదా ఇంటర్మీడియట్ పాసు అయిన వారు అప్లై చేసికొనవచ్చని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ తేజస్వి కట్టిమని తెలిపారు. అతి తక్కువ ఫీజులతో, అత్యున్నత విద్యా ప్రమాణాలు గలిగిన విద్య అందించబడుతుందని, దానితోపాటు విద్యార్థి సర్వతోముఖాభివృద్ధి కొరకు, ఉద్యోగ ఉపాది కల్పన కొరకు ప్రేత్యేక శిక్షణ కల్పించడం జరుగుతుందని తెలిపారు. పైన తెలిపిన యుజీ ప్రోగ్రామ్ లకు అప్లై చేసుకొనదలచిన వారు %ష్మష.ఏఋజూ.ఖఎ.అఅ% లో ఇవ్వబడిన లింకు ద్వారా తమ పేరును 05.09.2024 రాత్రి 11:55 నిమిషముల లోపు రిజిస్టర్ చేసుకోవాలని మరిన్ని వివరాలకు యూనివర్సిటీ క్యాంపస్ లో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ ను లేదా ఫోన్ నెంబర్ 0892296033 ను యూనివర్సిటీ పని వేళలలో సంప్రదించాలని ప్రో.కట్టిమని తెలిపారు.

రేషన్ డీలర్లుకు చంద్రన్న బీమా వర్తింపజేయాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : రేషన్ డీలర్లకు చంద్రన్న బీమా వర్తింపజేయాలని కోరుతూ శనివారం జిల్లా రేషన్ డీలర్ల సమైక్య సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా రేషన్ డీలర్ల రాష్ట్ర అధ్యక్షులు దివిలీల మాధవరావు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరములుగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులకు గురి అయ్యారు అన్నారు వైసీపీ ప్రభుత్వం ఎం డి యు వ్యవస్థ తీసుకువచ్చి అనేక అవినీతి ఆరోపణలు గురైంది అన్నారు అలాగే రేషన్ డీలర్లకు కమిషన్ పెంచి 25 వేల రూపాయలు జీతం ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ కార్డులు జారీ చేయాలని, చంద్రన్న బీమా వర్తింప చేయాలనిడిమాండ్ చేశారు, ఈ రేషన్ డీలర్లు సంఘం కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు గా రామారావు, కార్యదర్శి గా ఉమామహేశ్వరరావు, జిల్లా కార్యవర్గం, మండల కమిటీ కార్యవర్గం, సభ్యులు నియామకం జరిగింది.

మాజీ ఎంపీపీ రామినాయుడు ను బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి పరామర్శ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం నందబలగ గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ ఎర్రా రామినాయుడు ను బొబ్బిలి మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన అప్పలనాయుడు శనివారం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా రామినాయుడు ఆరోగ్యం బాగలేదన్న విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విషయం తెలుసుకుని ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. తనతో పాటు పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మీ క్రమ శిక్షణ, అంకిత భావమే ఉద్యోగులకు స్ఫూర్తి దాయకం

ఆత్మీయ వీడ్కోలు సభలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: సుదీర్ఘ కాలం పోలీసుశాఖలో బాధ్యతాయుతంగా ఎంతో క్రమ శిక్షణతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన సిసిఎస్ పోలీసు స్టేషను ఎస్సై గొల్లు పోలినాయుడు, చీపురుపల్లి ఎఎస్సై కోల అడివన్నలకు జిల్లా పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయంలో శనివారం ఆత్మీయ వీడ్కోలు" పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వకుల్ జిందల్, ఐపిఎస్ గారు మాట్లాడుతూ - పోలీసుశాఖకు మంచి సేవలందించి నేడు ఉద్యోగ విరమణ చేస్తున్న ఎస్సై గొల్లు పోలి నాయుడు, ఎఎస్సై కోల అడివన్నలకు శుభాకాంక్షలు తెలిపారు. పోలీసు విధులను నిర్వహించడంలో క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి, ఇతర పోలీసు ఉద్యోగులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారన్నారు. పోలీసు ఉద్యోగంలో ప్రతీ రోజూ ఒక కొత్త రకమైన సవాలు ఎదురవుతునే ఉంటుందని, వాటిని సమయస్ఫూర్తితో ఎదుర్కొని, సవాళ్ళను అధిగమించాల్సి ఉంటుందన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులను వారి విధులను సక్రమంగా నిర్వహించడంలోను, వారి పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలోను వారి భాగస్వామ్యుల పాత్ర ఎనలేనిదన్నారు. ఉద్యోగ విరమణ తరువాత పోలీసు ఉద్యోగులు తమ సమయాన్ని తమ ఆరోగ్యంపైనా, కుటుంబ సభ్యులతో గడిపేందుకు వెచ్చించాలని కోరారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులు తమ సర్వీసులో ఎదురైన అనుభవాలను, విలువైన సలహాలను పోలీసు శాఖకు అందించాలన్నారు. ఉద్యోగ విరమణ చేస్తున్న పోలీసు అధికారులకు ఏ సమస్య వచ్చినా తాను అందుబాటులో ఉంటానని, వారికి అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తానని జిల్లా భరోసా కల్పించారు. అనంతరం, ఉద్యోగ విరమణ చేసిన ఎస్సై గొల్లు పోలి నాయడు, ఎఎస్సై కోల అడివన్న దంపతులను పోలీసుశాఖ తరుపున జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సాలువలు, పూల మాలలు, గిఫ్ట్, సన్మాన పత్రంతో సత్కరించి, ఘనంగా "ఆత్మీయ వీడ్కోలు" పలికారు. అదే విధంగా జిల్లా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ తరుపున ఎస్సైజి.పోలి నాయుడుకు జిల్లా ఎస్పీ జ్ఞాపికలను, చెట్లను అందజేసారు. ఉద్యోగ విరమణ చేసిన పోలీసు ఉద్యోగులు వారి సర్వీసులో సహకరించిన అధికారులకు, సిబ్బందికి తమ కృతజ్ఞతలు తెలిపారు. పోలీసుశాఖ తరువున తమకు ఆత్మీయ వీడ్కోలు ను వలకడం, సన్మానించడం తమ జీవితంలో ఎన్నటికీ మరువలేమని జిల్లా ఎస్పీ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) అస్మా ఫర్హీన్, ఎస్పీ సిబలు కే.కే.వి.విజయనాథ్, ఎ.వి.లీలారావు, పోలీసు అసోసియేషను అడహక్ సభ్యులు కే.శ్రీనివాసరావు, కో-ఆపరేటివ్ సభ్యులు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసు కుటుంబ సభ్యులు పాల్గొని, ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రాణ నష్టం జరగకుండా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా ఉండండి

తహసిల్దార్ శ్రీను

విశాలాంధ్ర-బొబ్బిలి: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండల పట్టణ పరిధిలో గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ప్రధానంగా పారాది, అలజంగి, పెంట, రంగరాయపురం, తదితర ప్రాంతాల్లో ప్రజలకు ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎం శ్రీను ఆదేశించారు. గ్రామాల్లోని మిద్ది ఇల్లు, పూరి ఇల్లుల్లో నివాసం ఉంటున్న లోతట్టు ప్రాంతాల ప్రజల పైన ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. శనివారం తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం శ్రీను అధ్యక్షతన పోలీస్ రెవిన్యూ శాఖ సిబ్బందితో తుఫాను తీసుకోవలసిన జాగ్రత్తలు పైన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రధానంగా వేగావతి నది పారాది వద్ద అప్రోచ్ రోడ్డు నిర్మాణాన్ని తహశీల్దార్ ఎం శ్రీను, పోలీసు సిబ్బంది శనివారం సాయంత్రం పర్యవేక్షణ చేశారు. పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అనంతరం పారాది వద్ద నూతనంగా చేసిన అప్రోచ్ రోడ్డు ను తహశీల్దార్ ఎం శ్రీను, ఎస్ఐ సురేష్, హెచ్ సి నాగేశ్వరరావు, వీఆర్వో పూడి శేఖర్ పరిశీలన చేశారు.

తీర ప్రాంతంలో మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-భోగాపురం: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురిసే భారీ వర్షాలుకు అందరు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ సురేష్ అన్నారు. మండలంలో ముక్కాం తీరప్రాంతాన్ని శనివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఎవరు మూడు రోజులపాటు సముద్రంలో వేటకు వెళ్లవద్దని కోరారు. వర్షాల కారణంగా గ్రామాల్లో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నోడల్ అధికారులు ఈ మూడు రోజులపాటు మండలంలోనే ఉండి వరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్థారని అన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, ఉద్యాన శాఖల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో మందులు, అవసరమైన సామగ్రి సిద్ధంగా ఉంచాలని, క్షేత్రస్థాయి సిబ్బంది ఈ మూడు రోజులూ గ్రామాల్లోనే ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నామని అన్నారు. రైతులు తమ పంట పొలాల్లో నీరు నిలిచిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

సామాజిక పింఛన్లను పంపిణీ చేసిన ఎండిఓ రామకృష్ణ

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో తెర్లాంలో ఎండిఓ ఎస్ రామకృష్ణ సామాజిక పింఛనులను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ఉదయకాలంనాటికే మొత్తం తెర్లాం మండలంలో 93.24% శాతం పింఛనులు అనగా 9695 వాటికి, 9040 పింఛనులను పింఛనుదారులకు అందించడం జరిగిందని, మిగిలిన పింఛనులలో వివిధ కారణములతో గ్రామమునకు బయటవున్నవారిని ఈ రోజు సాయంత్రంలోగా గ్రామానికి చేరుకొని పింఛను అందించేలా చర్యలను చేపట్టడం జరిగిందని, వాటిని నేటి సాయంత్రం లోగా 97-98% పింఛనులు పూర్తిచేయుడానికి చర్యలను చేపట్టుటకు చర్యలను తీసుకోడానికి పంచాయతీ కార్యదర్శు లకు వివరించమని ఎండివో విలేకరులతో తెలిపారు.

తల్లి పేరు మీద మొక్కను నాటండి : సిడిపిఓ ఎస్తేర్ రాణి

విశాలాంధ్ర-భోగాపురం : ప్రతి ఒక్కరూ తల్లి పేరు మీద ఒక మొక్కను భవిష్యత్తు కోసం నాటాలని సిడిపిఓ ఎస్తేర్ రాణి కోరారు. శనివారం "తల్లి పేరు మీద మొక్క " కార్యక్రమంలో భాగంగా మండలంలో గూడూపువలస, గూడూపువలస రెల్లిపేట అంగన్వాడీ కేంద్రాలలోను అలాగే లబ్ధిదారులు ఇంటిదగ్గర తల్లి -పిల్లలు తో మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెట్టును మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. అలాగే మొక్కను నాటి దానిని సంరక్షించడం కూడా మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎసిడిపిఓ తవిటినాయుడు,సూపెర్వైజర్ శాంతిలత, అంగన్వాడీ కార్యకర్తలు, పిల్లలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి

జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ రమణ

విశాలాంధ్ర-భోగాపురం : పాడి రైతులు వర్షాకాలంలో పశువుల ఆరోగ్యం పట్ల పూర్తి శ్రద్ధ తీసుకోవాలి అని జిల్లా పశుసంవర్ధక అధికారి డాక్టర్ వై. వి రమణ అన్నారు. ముంజేరు పంచాయతీ, గాబువానిపేటలో శనివారం పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అల్ప వీడనం కారణంగా మరొక మూడు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున పాడి రైతులకు పశుసంవర్ధక శాఖ సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటారని ఏ సమస్య వచ్చినా వారి దృష్టికి తీసుకురావాలని అన్నారు. అలాగే పాడి రైతులకు అవసరమైన సూచనలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ వేణుమాధవ్, పశు వైద్యాధికారి యు. రామరాజు ,సిబ్బంది పాల్గొన్నారు.

జోరుగా పెన్షన్ల పంపిణీ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలోని సచివాలయ పరిధిలోగల పెన్షన్ దారులకు ఎంపీడీవో కొవ్వాడ కిషోర్ కుమార్ విన్నపం మేరకు ఉదయం 5 గంటలు నుండి సచివాలయ సిబ్బంది పెన్షన్లు పంపిణీ ప్రారంభించారు కొన్నిచోట్ల వర్షం పడిన కూడా సచివాలయం సిబ్బంది సమయానికి పెన్షన్లు అందించడంలో పింఛన్దారులు హర్షం వ్యక్తం చేశారు ప్రభుత్వం నేడు ఆదివారం సెలవు కావడంతో ముందుగానే ఈ పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే.